
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన వికాస్ మర్మత్



**నెల్లూరు కార్పొరేషన్, ఏప్రిల్13, ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం నూతన కమిషనర్‌గా వికాస్ మర్మత్ బాధ్యతలు స్వీకరించారు.కార్పొరేషన్‌లోని అన్ని విభాగాల అధికారులతోపాటు సిబ్బంది కూడా ఆయనను కలిసి పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు.ప్రజాప్రతినిధులు,నగర ప్రజల సహకారంతో కార్పొరేషన్ అభివృద్ధికి కృషిచేస్తానని చెప్పారు.అనంతరం నగరపాలన సంస్థ మేయర్ పొట్లూరి స్రవంతిని ఆమె ఛాంబర్‌లోకి వెళ్లి పుష్పగుచ్ఛముతో మర్యాదపూర్వ కంగా కలిశారు.

## జిల్లా పరిషత్‌కు 10లక్షల నజరానా

**నెల్లూరు అర్బన్,ఏప్రిల్13,ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వానికి చెందిన ప్రధానమంత్రి ఆదర్శగ్రామ యోజన(పియంఎజివై)పథకం పక్కాగా అమలు చేసినందుకు శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా పరిషత్‌కు 10లక్షల రూపాయలు నజరానాకు ఎంపిక అయిందని అధికారులు తెలిపారు.

రాష్ట్ర వ్యాప్తంగా రెండు జిల్లాలు ఎంపిక కాగా అందులో నెల్లూరు జిల్లా ఒకటి కావడం ఎంతో గమనార్హం.పారితోషకంగా అందజేస్తున్న 10లక్షల రూపాయలను జిల్లా పరిషత్ ప్రజా ప్రయోజనాల కోసం జీవనోపాదుల కల్పన తదితరులకు ఉపయోగించాల్సి ఉంది.

## కామాక్షితాయిని దర్శించుకున్న కంచిస్వాములు

### మహాకుంభాబిషేకం ఏర్పాట్లపై చర్చ



**బుచ్చి ఏప్రిల్ 13 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయిని గురువారం కంచిస్వాములు దర్శించుకున్నారు.కామాక్షితాయి సన్నిధిలో ఈనెల 27 నుండి జరగనున్న మహాకుంభాభిషేకంపై కంచిస్వాములు ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు,ఆలయ ఇఒ జొల్లు వెంకటసుబ్బయ్యతో పాలక మండలి సభ్యులతో, అర చకులతో చర్చించారు. అనంతరం శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయిని వారు దర్శించుకున్నారు.అలాగే యాగశాల వద్ద ఏర్పాటు చేసిన సమావేశం నందు కుంభాభిషేకమునకు కావలసిన పూజా సామాగ్రి సదుపాయాలు తదితర వాటి గురించి చర్చించారు.ఈకార క్రమంలో దేవస్థానం చైర్మన్ పుట్లా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు, ఆలయ ఇఒ జొల్లు వెంకటసుబ్బయ్య, ఆలయ అర్చకులు వేదపండితులు, తదితరులునా న్నారు.

## విద్యాశాఖమంత్రి బొత్సను కలిసిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



**నెల్లూరు,ఏఫ్రిల్13 ప్రభాతవార్త-విద్య** విద్యారంగంలో నెలకొన్న సమస యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణను విజయవాడలోని కార్యాలయంలో ఎమ్మెల్సీలు పర వ్వతరెడ్డిచంద్రశేఖర్‌రెడ్డి, కల్పలతారెడ్డి,ఎంపి రామచంద్రారెడ్డిలు కలిసి విన్నవించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతు ప్రయివేట్ పాఠశాలల గుర్తింపు రెన్యువల్‌పై మంత్రి సానుకూలంగా స్పందించటం జరిగిదన్నారు. దీనిని తక్షణం అమలు చెయ్యాలని అధికారులను ఆదేశించారన్నారు. 8 సంవత్స రాలకు గుర్తింపును పెంచేలా ఆదేశాలు ఇవ్వటం జరిగిందన్నారు. అలాగే 10వ తరగతి స్పాట్ వాలు య్యషన్‌లోరెమ్యునరేషన్ పెంచాలనే అంశాని కూడా పరిశీలిస్తామని హామీ ఇవ వ్వటం జరిగిందన్నారు. తమ సమస్యలపై సానుకూలంగా స్పందించి మంత్రికి ఆయన దన్యవాదాలు తెలిపారు.

**110జీఓ అమలుకు ఆదేశాలు జారీ చేయండి:**

యూనివర్శిటీల్లో విదులు నిర్వహిస్తున్న ఒప్పంద అధ్యాపకుల హోదా మార్పు విషయంపై, 110జిఓ అములుపై వెంటనే జీఓను విడుదల చేయ్యాలని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి కోరారు. గురువారం విజయవాడలో ఉన్నతవిద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి, ఎగ్జామ్స్ సెట్ ప్రత్యేక అధికారి సుదీర్‌రెడ్డిలను ఆయన కలిసి ఈ మేరకు విన్నవించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతు యూనివర్శిటీల్లో ఉన్న సమస్యల సాధనకు త్వరిత గతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా టీచర్స్ ఫెడరేషన్ నాయకులు వేశవరపు జాలిరెడ్డి, పిఆర్ టియూ రాష్ట్ర అధ్యక్షులు గిరిప్రసాద , డాక్టర్ కల్లూరు కిషోర్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేజిబి స్కూలును సందర్శించిన స్టేట్ ఎజిసిడివో



**కలిగిరి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త** కలిగిరి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను రాష్ట్ర సర్వశిక్ష అభియాన్ ఎజిసిడివో ఎస్.మాధురి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను, తరగతి గదులను, రికార్డులను, వంట సామాగ్రిని, ఫలసరుకులను తనిఖీ చేశారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థినులతో ముచ్చటిస్తూ ఉపాధ్యాయినిల పనితీరును అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా తరగతి గదులలో విద్యార్థినుల చేత పుస్తక పఠనం చేయించారు. అనంతరం 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థినులతో ముచ్చటించి పరీక్షలు జరుగుతున్న విధానంపై వారిని అడిగి తెలుసుకున్నారు. తదనంతరం ఉపాధ్యాయినీల సమావేశమైన ఎజిసిడివో వారి సమస్యలను, విద్యార్థులకు అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు సమయపాలన తప్పక పాటించాలని బాలికలకు సంయమనం పాటించి వారికి సరైన విద్యాబుద్దులు నేర్పించి రేపటి భావితరాలకు పనికొచ్చే విధంగా తీర్చిదిద్దాలని వారి తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి బాలికల చదువు మధ్యలో ఆగకుండా చూసే విధంగా తల్లిదండ్రులకు ఉద్బోధించాలని తద్వారా విద్యార్థినులను పై చదువులకు పంపేందుకు మీ కృషి ఎంతైనా అవసరమన్నారు. పాఠశాల పనితీరు, రికార్డుల నిర్వహణ,పరిసరాలపై ఎజిసిడివో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దేశ స్థాయిలోనే అవార్డు తీసుకొచ్చిన విద్యార్థినిని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషినల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సి.హెచ్.ఉషారాణి, జిల్లా జిసిడివో మమత, స్కూలు ప్రిన్సిపాల్ కె.సుప్రియ, ఉపాధ్యాయినీలు తదితరులు పాల్గొన్నారు. పాఠశాలకు వచ్చిన రాష్ట్ర అధికారికి విద్యార్థినులు, ఉపాధ్యాయినీలు ఘనస్వాగతం పలికారు.

## అసభ్యకర ప్రవర్తనపై విద్యార్థిని పోలీసులకు ఫిర్యాదు

**కందుకూరు,ఏప్రిల్13,ప్రభాతవార్త:** విద్యాబుద్ధులు నేర్పించాల్సిన గురువు తనలోని విషపు బుద్ధిని బయటపెట్టాడు.ఉపాధ్యాయ వృత్తికే కలంకం తెచ్చారు.ఓ ప్రైవేటు ఉపాధ్యాయుడు 10వ తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని పట్ల తరచూ అసభ్యకరంగా ప్రవర్తిస్తుండడంతో విధిలేక పోలీసులను ఆశ్రయించిన సంఘటన కందుకూరులో వెలుగు చూసింది.పట్టణంలోని పామూరు రోడ్డులో ఓ ప్రైవేటు పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఓ విద్యార్థినిని ఆ పాఠశాలలో పనిచేస్తున్న ఓ ఉపాధ్యాయుడు లైంగిక వేదింపులకు గురిచేశారు.పైగా ఇంటికి వచ్చి బెదిరించాడు.ఈ ఘటన రెండు రోజుల క్రితం జరిగింది.బాధిత కుటుంబసభ్యులు స్కూల్ యాజమాన్యానికి తెలియపరిచినా పట్టించుకోలేదు.దీంతో కందుకూరు డిఎస్పీ శ్రీనివాసరావును కలిసి ఆ విద్యార్థిని ఉపాధ్యాయుడిపై ఫిర్యాదు చేసింది.అతనిపై చర్య తీసుకోవాలని కోరింది.యాజమాన్యంపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఇచ్చిన వినతిలో కోరారు.గురువారం ఈ విషయం బయటపడటంతో లైంగిక వేదింపులకు గురిచేసిన ప్రైవేటు ఉపాధ్యాయుడు తప్పించుకుని వెళ్లిపోయాడు.ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

## జగనన్న విద్యాకానుక ప్రతి విద్యార్థికి అందజేయాలి

**వెంకటాచలం ఏప్రిల్ 13 ప్రభాతవార్త** ప్రభుత్వ పాఠశాలకు అందిస్తున్న జగనన్న విద్యా కానుక కీట్లు ప్రతి విద్యార్థులకు అందజేయాలని రీజనల్ జాయింట్ డైరక్టర్ జేవికే సుబ్బరావు ఉపాద్యాయలకు సూచించారు.వెంకటాచలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న స్టాక్ పాయింట్‌ను ఆర్‌జేడి పరిశీలించారు.పాఠ్య పుస్తాకాలు నోటు,పుస్తాకాలు,భ్యాగులు బూట్లు, యూనిపామ్, డిక్షనరీలు, బెల్టులు అవసరమైన రూములను జాయిట్ డైరక్టర్ పరిశీలించారు.పాఠశాల ప్రారంభంలోపు విద్యార్థులకు విద్యా కానుక కీట్లు అందించేందుకు ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు



చేశామన్నారు.విద్యార్థులకు పంపిణి చేసే విద్యా కానుక కీట్లు నాసిరకం వస్తువులకు తావు లేకుండా చూడలన్నారు.ప్రతీ కీట్టు క్వాలీటిగా ఉండాలని నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు.నాసిరకం సరపార చేస్తే వారిపై చర్యలు తప్పవుని హెచ్చరించారు.ప్రతి పాఠశాలకు సక్రమంగా కీట్టు పంపిణికి నివేదకలు సిద్ద చేసి ప్రతి విద్యార్థులకు అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని ఉపాద్యాయలకు సూచించారు.క్లస్టర్ రిసోర్స్‌తో సమీక్ష నిర్వహించి పాఠశాలు వివరాలు ఎంత మంది విద్యార్థులుకి అందజేయాలని విషయాలుపై అరాతీశారు.ఈకార్యక్రములో జిల్లా అకాడిమిక్ మోనిటరింగ్ అదికారి ఎస్ సుదీర్‌బాబు,మండల విద్యాశాఖదికారి పార్ధసారది, సిఆర్పిలు, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లు తదితరులు పాల్గోన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకల ఏర్పాట్లపై సమీక్ష

**నెల్లూరుటౌన్,ఏప్రిల్13ప్రభాతవార్త** భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల అశాజ్యోతి ఐన డాక్టర్ బిఆర్ అంబెద్కర్ 132వ జయంతి వేడుకలు శుక్రవారం జరగనున్నాయి. ఈ సందర్భంగా అంబెద్కర్ జయంతి వేడుకల ఏర్పాట్లపై గురువారం నెల్లూరు నగరంలోని కొండాయపాళెం గెట్ ఎదురుగా వున్న డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ భవనంలో అధికారులు, దళిత,గిరిజన సంఘ నాయకులతో సాంఘీక సంక్షేమ శాఖ ఇన్‌చార్జ్ ఉపసంచాలకులు వై. వెంకటయ్య సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబెద్కర్ జయంతి వేడుకలలో అన్ని కుల సంఘాల నాయకులు, ప్రభుత్వ అధికారులు,ఉద్యోగులు పాల్గోని విజయవంతం చేయాలని కోరారు. కలెక్టర్ హరినారాయణ ఆదేశాల



మేరకు ఈ సమీక్షా సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంబెదర్కర్ భవనాన్ని ఆధునిక రీతిలో మరమత్తులు చేసేందుకు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెలతానని అన్నారు. అలాగే బాబు జగజ్జీవన్ రామ్ భవన నిర్మాణానికి స్థలాన్ని సేకరణకు కూడా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెల్తామని హామీ ఇచ్చారు. అలాగే వివిద ఎస్సీ,ఎస్టీ సంఘాల నాయకల విన్నపం మేరకు ప్రతి నెల ఎస్సీ,ఎస్టీల సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటుకు కూడా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెల్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఇఒ చిరంజీవి,అధికారులు, సీమాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక వర్కింగ్ ప్రసిడెంట్ పందిటి సుబ్బయ్య,మన ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక ప్రసిడెంట్ పల్లాల శ్రీనివాసులు, ఎస్సీ,ఎస్టీ నాయకులు కుడుముల సుబ్బారావు, గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర ఆధ్యక్షులు కెసి పెంచలయ్య,తదితర సంఘాల నాయకులు పాల్గోని మాట్లాడారు.

## గ్రేడ్ పేపర్‌ను పరిశీలించిన వాసుదేవరావు



**వెంకటాచలం ఏప్రిల్ 13 ప్రభాతవార్త** మండల పరిదిలోని గోలగమూడి వద్ద ఉన్న మహత్మ జ్యోతిరావు గురుకుల పాఠశాలను రాష్ట్ర జాయింట్ డైరక్టర్ ప్లానింగ్ సిహెచ్ వాసుదేవరావు గురువారం తనిఖీ చేశారు.పాఠశాలలో విద్యార్థులకు అందజేసే సామగ్రిపై గ్రేడ్ పేపర్‌ను పరిశీలించారు బూట్లు,కోలతలు అన్‌లైన్‌లో నమోదు చేసి కొలతలు క్రాస్ చెకింగ్ చేశారు.విద్యార్థులకు మాట్లడి జగనన్న విద్యా కానుక ప్రతి విద్యార్ధి క్రమం తప్పకుండా వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. కోలతలులో తేడా లేకుండా పాఠశాల శిబ్బంది ముందుగానే అన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.విద్యార్థులకు పంపిణి చేసే వస్తువులు సామాగ్రి విషయంలో రాజీలేకుండా నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఉపాద్యాయలకు సూచించారు.ఈకార్యక్రములో జిల్లా అకడమిక్ మానిటిరింగ్ అదికారి ఎస్,సుదీర్‌బాబు,పాఠశాల ప్రిన్సిపాల్ కోండలరావు, సిఆర్‌పి మస్తానయ్య పాఠశాల శిబ్బంది పాల్గోన్నారు.

## ప్రశ్నిస్తే దాడులకు పాల్పడతారా

**నెల్లూరు ఏప్రిల్ 13, ప్రభాతవార్త-వైద్యం** జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అరాచకాలను ప్రశ్నిస్తే ఏవరిపైనైనా సరే పోలీసులను అడ్డుపెట్టుకుని దాడులకు తెగబడుతున్నాడని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి.భరత్‌కుమార్ ధ్వజమెత్తారు. గురువారం నగరంలోని బీజేపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో భరత్‌కుమార్ విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న దోపిడీలను రామోజీరావు బట్టబయలు చేస్తున్నాడని మార్గదర్శి చిట్‌ఫండ్ కంపెనీపై దాడులకు పాల్పడడం దుర్మార్గమని గుండ్లపల్లి అన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమా, వైసీపీ కార్యకర్తల కోసం ఏర్పడిన ప్రభుత్వమాని ఆయన ప్రశ్నించారు.

సీఐడీ ఛీఫ్ సంజయ్‌కుమార్ ప్రజాసేవకుడా లేక వైసీపీ కార్యకర్తో అర్ధం కావడం లేదని, అందుకు నిదర్శనం నిన్న డిల్లీలో ఆయన పెట్టిన విలేఖరుల




సమావేశాన్ని చూస్తూంటే ఆయన జగన్‌కి తొత్తులా వ్యవహరిస్తున్నట్లు అర్ధం చేసుకోవచ్చన్నారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఉందాని భరత్ ప్రశ్నించాడు. నెల్లూరు నగరంలో కార్పొరేషన్ రూ.871కోట్ల బడ్జెట్ సమావేశంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలపై చర్చలు, నిర్ణయాలు తీసుకోకుండానే వైసీపీ కార్పొరేటర్లు ఏకగ్రీవంగా బడ్జెట్ సమావేశాన్ని ఆమోదించడాన్ని చూస్తూంటే ఆ సమావేశం వైసీపీ కార్పొరేటర్లకి సమావేశంగా ఉందని, ప్రజా అభివృద్ధికి సంబంధించి కాదన్నట్లు ఈ ఆమోదం ఉందన్నారు.

గతంలో నగరానికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, బీజేపీ మాత్రమే నిధులను అందించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ బియ్యం దగ్గర నుండి రైతులకు గిట్టుధరల వరకు బీజేపీ అందించిన నిధులేనని వైసీపీ ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా రాష్ట్ర ప్రజలకు ఖర్చు పెట్టిన దాఖలాలే లేవని, వారు దోచుకోవడానికే టైమ్ సరిపోవడం లేదని ఆయన ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో ప్రజల ఒక్కొక్క గుద్దుతో వైసీపీ ఫ్యాను గాలి అడ్రస్సు లేకుండా ఆ గాలికే కొట్టుకుపోతుందన్నారు. రాష్ట్రాభివృద్ధి జరగాలంటే అది బీజేపీతోనే సాధ్యం అవుతుందని, అది దృష్టిలో ఉంచుకుని కలిసికట్టుగా బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని భరత్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మొగరాల.సురేష్, కాయల.మధు, బట్టె.శ్రీనివాసులు, మహేంద్ర, యాకసిరి.ఫణిరాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన మాజీ ఎంపి, ఆత్మకూరు ఎమ్మెల్యే

**ఆత్మకూరు, ఏప్రిల్13 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డిని గురువారం తాడేపల్లి లోని క్యాంప్ కార్యాలయంలో నెల్లూరుపార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఆయన కుమారుడు, ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈసందర్భంగా వారు ఆత్మకూరు నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు, గడపగడపకు మన ప్రభుత్వం, నియోజకవర్గ పర్యటనలో భాగంగా ప్రజలు తెలిపిన పలు పనుల గురించి ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. నియోజకవర్గంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ముమ్మరంగా సాగుతుందని , సంక్షేమ పలనకు ప్రజలు ఆనందంగా మద్ధతు తెలుపుతున్నారని వివరించారు. స్పందించిన ముఖ్యమంత్రి ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధికి తాను పూర్తి సహకారం అందిస్తానన్నారు.





## వివాహిత అనుమానాస్పద మృతి

**ఆత్మకూరు, ఏప్రిల్13ప్రభాతవార్త:**వివాహేతర సంబంధం పెట్టుకుందనే అనుమానంతో ఏకంగా భార్యని హతమార్చిన ఓ భర్త దారుణ ఘటన మండలంలోని ఆరవేడు గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన చల్లా మధుకు ఏడేళ్ళ క్రితం లక్ష్మీదేవి అనే మహిళతో వివాహమైంది. వీరికి ముగ్గురు సంతానం. మధు కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం ఇంట్లో అనుమానాస్పదంగా మృతిచెంది ఉన్న లక్ష్మీదేవిని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అనుమానంతో రోజూ తన భార్యతో మధు గొడవపడేవాడని స్థానికులు చెబుతున్నారు. తన భర్తే లక్ష్మీదేవిని చంపి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. మరోవైపు పరారీలో ఉన్న భర్త మధు కోసం పోలీసులు గాలిస్తున్నారు. అనంతరం మృతదేహాన్ని ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## సంక్షేమపథకాలే ప్రజలకు చేయూత



**వరికుంటపాడు,ఏప్రేల్13,ప్రభాతవార్త:**ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమపదకాలద్వార ప్రజలను ఆర్దికంగ నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారని సొసైటి అధ్యక్షుడు కామేపల్లి వెంకటరత్నం,జట్.పి.టి.సి రావెళ్ళ నాగేంద్ర,మండలపార్టీ కన్వీనర్ అంద్రా బాలగురవారెడ్డిలు అన్నారు.గురువారం జడదేవి గ్రామంలో జగనన్నే మాభవిషత్ నువ్వే మానమ్మకం జగనన్న కార్యక్రమం నిర్వహించారు.ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పదకాలను గురించి వివరించారు.కుల మాతాలు,పార్టీలకతీతంగ జగనన్న అందరికి సంక్షేమ పదకాలు అందేలా కృషిచేస్తున్నారన్నారు.వైస్ ఎం.పి.పి మధు,టి.కొండారెడ్డిపల్లి సర్పంచ్ ఏనుగు వెంకటేశ్వరరెడ్డి,బూత్ కన్వీనర్ మానం మస్తానయ్య,మాజీ మండల కన్వీనర్ గంగవరపు పుల్లయ్యనాయుడు, తోడెందుల నరసింహారావు,చన్నారాయుడు,వెంకటయ్య,మధు,ఎల్.ఐసి నారాయణ,తిప్పిరిబోయిన నారాయణ,బాలచంద్ర,ఇజ్రాయిల్,పాలకొల్లు తిరుపతిరెడ్డి,విరువూరు ఉపసర్పంచ్ పాలకొల్ల భాస్కర్‌రెడ్డి, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## లింగసముద్రంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



**కందుకూరు,ఏప్రిల్13,ప్రభాతవార్త:** మండలకేంద్రమైన లింగసముద్రం పరిధిలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి జంపాలవారిపాలెం పరిధిలో ఈ కార్యక్రమానికి హాజరైయ్యారు.ఇంటింటికి తిరిగారు.గ్రామస్తుల నుంచి వచ్చిన వినతులను పరిశీలించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను గురించి వారికివివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెన్నా కృష్ణయ్య,జడ్పీటీసీ సభ్యురాలు నళినిపద్మ,వైయస్సార్‌సీపీ పార్టీకన్వీనర్ తిరుపతిరెడ్డి,సర్పంచ్ పులి రాఘవులు,జేసిఎస్ కన్వీనర్ వరికూటి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంకమ్మతల్లి దేవాలయానికి విరాళం



**కందుకూరు,ఏప్రిల్13,ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ అంకమ్మతల్లి దేవాలయ పున:నిర్మాణానికి గురువారం ఓ కుటుంబసభ్యులు విరాళం అందించారు.శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో పనులు శరవేగంగా సాగుతున్నాయి.దాతలు స్పందించి విరాళాలను అందజేస్తూ వస్తున్నారు.పొడపాటి వెంకటరావు ధర్మపత్ని అంజమ్మ వారి కుటుంబసభ్యులు 25,016రూ లను అమ్మవారి దేవాలయానికి విరాళంగా అందించారు.ఆలయ పున:నిర్మాణ కమిటీ సభ్యులు కోవూరుసర్పంచ్ ఆవుల మాధవరావుకు ఈ మొత్తాన్ని అందజేశారు.

## సందురయ్య కాలనీలో జగనన్నే మా భవిష్యత్తు



**నెల్లూరు సిటీ,ఏప్రిల్13,ప్రభాతవార్త:**నెల్లూరు పార్లమెంట్ సభ్యులు నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇంచార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఆదేశాలతో విజయడైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి సూచనలతో 23వ డివిజన్ కార్పొరేటర్ దుద్దుకుంటే శ్రీనివాసులు రెడ్డి స్ధానికంగాపర్యటించారు.డివిజన్ పరిధిలోని ఛలపతి నగర్,సుందరయ్యకాలనీ బి-బ్లాక్,తదితర ప్రాంతాల్లో జగనన్నే మాభవిష్యత్తు,మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని డివిజన్ ఇన్‌చార్జి పాతపాటి పుల్లారెడ్డితో కలిసి నిర్వహించారు.జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలపై గడపగడపకు వెళ్లి అవగాహన కల్పించారు.లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.ప్రతి గృహానికి స్టిక్కర్ అంటించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ లబ్ధి పొందిన కుటుంబాలు సంతోషంగామళ్ళీ జగనన్నే కావాలని జగనన్నకు మద్దతుగా 8296082960కు మిస్ట్‌కాల్ ఇస్తున్నారన్నారు.పిల్లల బంగారు భవిష్యత్తు కోసం రెండు నిమిషాలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ఆదాల ప్రభాకర్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు,కన్వీనర్లు,గృహసారధులు,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## వీవీపాలెం ఎస్సైగా మహేంద్ర

**వలేటివారిపాలెం ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** వలేటివారిపాలెం ఎస్సైగా బి.బి.మహేంద్ర బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు.ఈయన వరికుంటపాడు ఎస్సైగా పనిచేస్తూ ఇక్కడకు బదిలీ అయ్యారు.ఇప్పటి వరకు ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై సుదర్శన్‌ను ప్రకాశం జిల్లాకు బదిలీచేశారు.

## కొల్లూరుపాడులో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం



**ఉలవపాడు,ఏప్రిల్13,ప్రభాతవార్త:** కందకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని కొల్లూరుపాడు బీసీ కాలనీలో గురువారం జగనన్నే మా భవిష్యత్తు ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మరియు సచివాలయ మహిళా కన్వీనర్ మానికల నాగలక్ష్మీ,మండ జెసిఎస్ కన్వీనర్ వెలిచెర్ల ధనకోటి,సచివాలయ కన్వీనర్లు ఓగుబోయిన రామబ్రహ్మయ్య,మహంకాళి భీమయ్య,హెచ్‌డిసి మెంబర్ అమ్మనబ్రోలు బ్రహ్మయ్య,రైతు విభాగం అధ్యక్షులు యలమూరి వీరరాఘవరెడ్డి,వాలంటీర్లు,గృహసారధులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల ఆకస్మిక తనిఖీ



**ఉలవపాడు,ఏప్రిల్13,ప్రభాతవార్త:** మండలంలోని అన్ని గ్రామాలలో విద్యుత్ సర్వీసులను విద్యుత్ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో అదనపులోడు వాడుతున్న 53సర్వీసులను మీటర్ ఉండి మీటర్‌తో సంబంధం లేకుండా విద్యుత్‌చౌర్యానికి పాల్పడుతున్న ఓ సర్వీసును ఒక కేటగిరి విద్యుత్ తీసుకొని మరొక కేటగిరి అదనంగా వాడుతున్న ఐదు సర్వీసులను గుర్తించి మొత్తం 67సర్వీసులకు 4,25,500రూ అపరాధ రుసుము విధించారు.ఎగ్జిక్యూటివ్ఇంజనీర్ ఏ.వీరయ్య ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కందుకూరు డివిజన్‌లోని విదు య్త్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక దుష్ట విధానాలకు చరమగీతం పాడాలి




**కావలి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక దుష్ట పరిపాలనకు చరమగీతం పాడాలని సిపిఐ, సిపియం నేతలు పిలుపునిచ్చారు. కావలి సిపియం కార్యాలయంలో గురువారం ప్రచార భేరి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిపియం నేతలు పి.శ్రీరాములు, పి.పెంచలయ్య, టి.మాల్యాద్రి, సిపిఐ నేతలు కె.నాగరాజు, కె.నరసింహారావు పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రజావ్యతిరేక నిరంకుశ విధానాలపై ఈ నెల 14వ తేది నుండి 30వ తేది వరకు కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో ప్రచార భేరిని నిర్వహిస్తున్నామన్నారు. మోడీని గద్దె దింపండి,దేశాన్ని కాపాడండి అంటూ ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. బిజెపి రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాద విధానాలకు పాల్పడుతుందన్నారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మారిందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కిందన్నారు. ప్రజలపై మోయలేని భారాన్ని మోపుతూ దుష్టపాలన సాగిస్తుందన్నారు. నిరుద్యోగ సమస్య పెరిగిపోతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగాల్లోని దాదాపు ఆరు లక్షల పర్మినెంట్ ఉద్యోగాలు ఈ ప్రభుత్వం ఊడగొట్టిందన్నారు. కొత్తగా ఉద్యోగవకాశాలు కల్పించలేదన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చిన బిజెపి విస్మరించి రైతుల నడ్డివిరిచిందన్నారు. వ్యవసాయానికి గండికొట్టిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా అమ్మేస్తుందన్నారు. పెట్రోలు, డీజల్, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. దేశ సార్వభౌత్వానికి ప్రమాదం తెస్తున్న బిజెపి విధానాలను ప్రజలకు వివరిస్తామన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని ఈ ప్రచార భేరిని ప్రారంభించి జయప్రదం చేయాలని వారు కోరారు.

## యువగళం పాదయాత్రలో లోకేష్‌ని కలిసిన తటవర్తి వాసు

**కావలి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** కావలి టిడిపి సీనియర్ నేత, ఆర్యవైశ్య నేత, తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి తటవర్తి వాసు యువగళం పాదయాత్రలో మాజీ మంత్రి నారా లోకేష్‌ని గురువారం కలిశారు. కొద్దిసేపు ఆయనతో వాసు ముచ్చటించారు. తెనాలిలో జరిగిన సంఘటన, కర్నూలులో టిడిపి ఆర్యవైశ్యుల సమావేశం, ఆర్యవైశ్యులు, వ్యాపారస్తులు వైసిపి పాలనలో ఎదుర్కొంటున్న సమస్యలను నారా లోకేష్‌కు వివరించారు. వ్యాపారస్తులకు, ఆర్యవైశ్యులకు తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా వుంటుందని ఎవరు భయపడాల్సిన అవసరం లేదని నారా లోకేష్ చెప్పారని వాసు తెలిపారు.




## ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయం



**కొండాపురం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయమని ఉదయగిరి నియోజకవర్గం వైసిపి పార్టీ పరిశీలకులు మెట్టుకూరి ధనుంజయరెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన కొండాపురంలో గురువారం మా నమ్మకమే జగనన్న కార్యక్రమం నిర్వహించారు. తొలుత మండలంలోని తూర్పు జంగాలపల్లి శివాలయంలో స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడి నుండి కొండాపురం వచ్చి మండల కన్వీనర్ చిమ్మిరి రాజేంద్రప్రసాద్, మాజీ మండల కన్వీనర్ కర్తం శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక ఎస్సీ కాలనీలో ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఇళ్లకు స్టిక్కర్లను అంటించారు. అయితే ఎస్సీ కాలనీ నాయకులు మండల కన్వీనర్ చిమ్మిలి రాజేంద్రప్రసాద్‌ని తమ కాలనీకి రావద్దంటూ వాదనకు దిగారు. దీనిని గమనించిన పార్టీ పరిశీలకులు ప్రసాద్‌ను రావద్దని సూచించారు. అనంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈబిసి నేస్తం ద్వారా వెనుకబడిన కులాల వారికి మూడు విడతల్లో 15 వేల రూపాయలు అందజేస్తారన్నారు. పొదుపు మహిళలకు రుణమాఫీ, ఫ్యామిలీ డాక్టర్ వైద్యం వంటి పథకాలను ప్రజలకు పాదయాత్రలో చెప్పిన విధంగా అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బొద్దు మాధవరెడ్డి, యడ్లపల్లి వెంకట రమణయ్య, వేమిరెడ్డి మల్లికార్జునరెడ్డి, చిమ్మిలి రవీంద్ర, వేణుగోపాల్‌రెడ్డి, దావులూరి మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆశీర్వచనాలే జగనన్నకు శ్రీరామరక్ష



**వింజమూరు, ఏప్రిల్13ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంక్షేమాల సృష్టికర్త సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ప్రజలు జగనన్నకు శ్రీరామరక్షగా నిలుస్తారని ఉదయగిరి నియోజకవర్గ వైసిపి పరిశీలకులు మెట్టుకూరు ధనుంజయరెడ్డి పేర్కొన్నారు. గురువారం వింజమూరు పంచాయతీ పరిధిలోని బిసికాలనీలో జగనన్నే మా భవిష్యత్ , నువ్వే మా నమ్మకం జగనన్న కార్యక్రమాన్ని వైసిపి నాయకులు , గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లతో కలసి ఇంటింటికి తిరిగి ప్రతి కుటుంబం ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. ఈసందర్భంగా మెట్టుకూరు ధనుంజయరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికోసం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అవినీతిరహిత పాలనను అందిస్తూ అర్హులందరికీ సంక్షేమం అందాలన్నదే ధ్యేయంగా పాలిస్తున్నాడన్నారు. పేద వర్గాలు అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో ప్రజాసంకల్ప పాదయాత్రలో ప్రజలకు నవరత్నాలవంటి పథకాలను అమలు చేస్తానని హామీ ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ పథకాలను చెప్పిన సమయానికి అందిస్తూ ప్రజల అభివృద్ధికి బాటలు వేస్తున్నారన్నారు. లక్షలాది రూపాయల నగదును నేరుగా బటన్ నొక్కి అర్హుల ఖాతాలో జమ చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డేనన్నారు. మాట ఇస్తే మాటతప్పకుండా నెరవేర్చే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డేనన్నారు. దేశంలో ఏరాష్ట్రంలో కూడా ఏ ప్రభుత్వం తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రజలవద్దకు ప్రభుత్వ పాలన గురించి తెలుసుకునేందుకు ఎవరూ ప్రయత్నించలేదన్నారు. ఈరాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి చేపట్టిన మంచిని వివరిస్తూ రానున్న 2024ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదాలు పొందేందుకు ఇంటింటికి ప్రజా ప్రతినిధులను పంపుతూ సమస్యల పరిష్కారానికి ముందుంటున్నారన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి పదికాలాల పాటు పరిపాలించాలని ఆయన కోరారు. అసమ్మతి నేతలతో మెట్టుకూరి సమావేశంవింజమూరు మండలంలో ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని ఎన్నికైనప్పటి నుండి వ్యతిరేకిస్తున్న వైఎస్ఆర్‌సిపి నేతలను గురువారం మెట్టుకూరు ధనుంజయరెడ్డిని పంచాయతీ కార్యాలయంలో జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, మాజీ కన్వీనర్ మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డి లలో సమావేశమయ్యారు. వారి సూచనలు సలహాలను పార్టీ అధిష్టానానికి తెలియజేస్తానన్నారు. ఈకార్యక్రమంలో సర ్పంచ్ నల్లగొండ్ల సృజన, కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి, సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, నాయకులు రొడ్డా కొండయ్య, మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, బండి కృష్ణారెడ్డి, మందాది గోవిందరెడ్డి, రొడ్డా కొండయ్య, అనిపిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, బయపురెడ్డి విజయకృష్ణారెడ్డి, కొండపల్లి రమేష్, ఎన్.రాయుడు, గణపం పెద మాలకొండారెడ్డి, పురుషోత్తం, జెసి కన్వీనర్ బ్రహ్మయ్య , ఇతర నాయకులు పాల్గొన్నారు.

## మిషన్ వాత్సల్య పథకం ద్వారా డ్రాపవుట్స్‌ను నివారించండి




**వింజమూరు, ఏప్రిల్13ప్రభాతవార్త:** మిషన్ వాత్సల్య పథకం ద్వారా బడి బయట పిల్లలను బడిలో చేర్పించాలని మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ సౌజన్య పేర్కొన్నారు. గురువారం వింజమూరులోని ప్రాజెక్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రాజెక్ట్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ బడి బయట పిల్లలను బడిలో చేర్పించి మిషన్ వాత్సల్య పథకం ద్వారా 4వేల రూపాయలను అందేలా చూడాలన్నారు. ఎస్‌డిజి ద్వారా గర్భవతులు, బాలింతలు అనీమియాను తగ్గించి 0నుంచి6సంవత్సరాలలోపు బరువుతక్కువ పిల్లలను గుర్తించి వారు సాధన స్థితికి వచ్చేలా కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సిడిపిఒ పద్మజాకుమారి, డాక్టర్ మస్తాన్ , ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు శ్రీదేవి, హైమావతి, ఎస్.కె.షకీల, విజయలక్ష్మి, సుజాత, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లెల్లో ముమ్మరంగా జగనన్నే మన భవిష్యత్ కార్యక్రమం

వలేటివారిపాలెం ఏప్రిల్ 13, ప్రభాతవార్త:వైఎస్సార్ రాష్ట్రకమిటీ పిలుపు మేరకు మండలంలో ఈ నెల 7వ తేదీ నుంచి "జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని" స్ధానిక ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో వాలంటీర్లు, గృహసారధులు నిర్వహిస్తున్నారు.పనిరోజులు కావడంతో ఉదయం సాయంకాలం వేళల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీకాలనీల్లోనే ఇంటింటికి తిరుగుతున్నారు.ఆయా కుటుంబసభ్యులతో ప్రభుత్వ పనితీరుపై పథకాల అమలు బాగుందా.ఇంకా ఏమన్నా కావాలా తదితర ప్రశ్నావళిని సందిస్తున్నారు.మిస్సడ్ కాల్ ద్వారా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వాయిస్ వినిపిస్తున్నారు.ఆయా కుటుంబీకులు అనుమతితో అవకాశమున్న ఇండ్లకు జగనన్న స్టిక్కర్లు అంటిస్తున్నారు. వలేటివారిపాలెం, అయ్యవారిపల్లె, కొండసముద్రం,పోలినేనిపాలెం తదితర గ్రామాల్లో వైసీపీ నేతలు ఆధ్వర్యంలోనే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.మన్నం వెంగమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొండసముద్రంలో మన్నం రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో సుపరిపాలన జగనన్నే వల్లే సాధ్యమవుతుందన్నారు. ఇందుకు నిదర్శనమే ఈ నాలుగేళ్ల సంక్షేమ పాలన అన్నారు. వలేటివారిపాలెంలో పరిటాల వీరాస్వామి, ఉపసర్పంచ్ గురిజాల కిష్టయ్యలు మాట్లాడుతూ వైసీపీ కుటుంబసభ్యుల సమన్వయంతో ప్రజలందరిని కలిసి జగనన్నే మన భవిష్యత్ అని వివరిస్తున్నట్లు తెలిపారు.అయ్యవారిపల్లెలో దేగా బ్రహ్మయ్య, ఎల్లయిసీ మాల్యాద్రి, పోలినేనిచెరువులో యాళ్ల శివకుమార్‌రెడ్డి, చుండిలో ఇరపని సతీష్, అంజయ్య తదితరులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు,స్దానిక వైసీపీనేతలతో కలిసి ఇంటింటికి వెళ్లి స్దానిక ఎమ్మెల్యే నేతృత్వంలో జగనన్న ప్రభుత్వాన్ని బలపరచాల్సిన అవసరము ఎంతైనా ఉందన్నారు.గత నాలుగేళ్లలో ప్రతి ఇంటికి లక్షలాది రూపాయలు ప్రతిఫలాల్ని వివిద పథకాల రూపంలో అందచేస్తున్నట్లు తెలిపారు.సంక్షేమాభివృద్ది పలాలను చూసే రానున్న ఎన్నికల్లో జగనన్నను ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తిచేస్తున్నారు.

## భూసారపరీక్షల వలన ప్రయోజనం

**వలేటివారిపాలెం ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** వ్యవసాయంలో ఆధునిక పద్దతులు పాటించాలని స్దానిక వ్యవసాయ అధికారి హేమంత్ భరత్ కుమార్ రైతులుకు సూచించారు.గురువారం పోకూరు సచివాలయంలో భూసారపరీక్షలపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిదిగా పాల్గొని ప్రసంగించారు.మట్టినమూనాలు సేకరించి భూసార పరీక్షలు చేయించాలన్నారు. తదుపరి అందుకు అనువైన పంటలనే సాగుచేయాలని ఆయన సూచించారు.ఏ ఏ పంటలు వేయాలి, వాటికి ఏ ఏ ఎరువులు ఏ ఏ మోతాదులో వేయాల్సిన విషయం ఈ పరీక్షల ద్వారా తెలుసు ్తందన్నారు.గుడ్డిగా ఏదో ఒక పంటసాగుచేసి అధిక కష్టనష్టాలకు గురికావొద్దన్నారు. ఈకార్యక్రమంలో టెక్నికల్ అధికారి దుర్గాతోపాటు పలువురు రైతుల పాల్గొన్నారు.

## సుపరిపాలన జగనన్నేతోనే సాధ్యం

**వలేటివారిపాలెం ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** వైఎస్సార్ రాష్ట్రకమిటీ పిలుపు మేరకు రామచంద్రాపురంలో గురువారం "జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని" ఆయా గ్రామ సర్పంచ్ ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నేతలు బాపతు మాలకొండారెడ్డి,పల్లాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ అదికారంలో ఉంటే ప్రజలు సుఖశాంతులుతో జీవిస్తారన్నారు. ఇందుకు నిదర్శనమే ఈ నాలుగేళ్ల సంక్షేమ పాలన అన్నారు. ఆయా గ్రామాల సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు,స్దానిక వైసీపీనేతలు ఇంటింటికి వెళ్లి స్దానిక ఎమ్మెల్యే నేతృత్వంలో జగనన్న ప్రభుత్వాన్ని బలపరచాల్సిన అవసరము ఎంతైనా ఉందన్నారు.గత నాలుగేళ్లలో ప్రతి ఇంటికి లక్షలాది రూపాయలు ప్రతిఫలాల్ని వివిద పథకాల రూపంలో అందచేస్తున్నట్లు తెలిపారు.సంక్షేమాభివృద్ది పలాలను చూసే రానున్న ఎన్నికల్లో జగనన్నను ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తిచేశారు

## సాయి మందిర చలివేంద్రానికి అనూహ్య స్పందన



**బిట్రగుంట, ఏప్రిల్ 13 ప్రభాతవార్త** బోగోలు మేజర్ పంచాయతీలోని అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న తాగునీరు, మజ్జిగ చలివేంద్రానికి అనూహ్య స్పందన లభిస్తోంది. ఈ నెల8వ తేది నుండి ప్రారంభించబడ్డ ఈ కార్యక్రమానికి పోటాపోటీగా దాతలు ముందుకు రావడంతో బోగోలు బజారు సెంటర్‌లోని ఈ చలివేంద్రానికి వేసవి తాపం తీర్చుకునేందుకు ప్రజలు క్యూకడుతున్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధి డాక్టర్ ఆనందసాగర్ మాట్లాడుతూ ఛారిటబుల్ ట్రస్ట్ సాయి సేవకులు సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి దాతల నుంచి ప్రోత్సాహం రావడం చాలా సంతోషంగా వుందన్నారు. గురువారం ఈ చలివేంద్రంలో దాదాపు వందల సంఖ్యలో తాగునీరు, మజ్జిగను సేవించారు. ఈ కార్యక్రమానికి దాతగా సాయిసేవకురాలు ఐశర్య(లక్ష్మి) వ్యవహరించారు. ఇదే స్ఫూర్తితో మండలంలో జనం ఎక్కువుగా వున్న ప్రాంతాలలో స్వచ్ఛంద సంస్థలు కానీ పంచాయతీ పాలకులు కానీ స్పందించి వీటిని ఏర్పాటు చేస్తే ప్రజలకు వడదెబ్బ తగలకుండా నిరుపేదలకు సైతం అందుబాటులో వుంటాయని ప్రజానీకం విజ్ఞప్తి చేస్తుంది.

## ఆలయ నిర్మాణానికి 2లక్షలు జిఎంకె ట్రస్టు విరాళం



**ఉదయగిరి ఏప్రిల్ 13 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని గండిపాళెం గ్రామంలోని ప్రాజక్టు సమీపాన నూతనంగా నేర్మిస్తున్నగంగమ్మ ఆలయ నిర్మాణానికి జిఎంకె ట్రస్టు అదినేత గుంటుపల్లి మాలకొండయ్య చౌదరి 2 లక్షల రూపాయాలను విరాళంగా అందజేశారు. మరో రెండు లక్షల రూపాయాలను త్వరలోనే అందిస్తానని ఆలయానికి అవసరమైయ్యే గ్రానైట్ ను కూడా అందిస్తానని తెలిపారు.ఆలయ నిర్వాకకమీటి సభ్యులు యాదవ సామాజిక పెద్దలు మాజీ ఎంపిటిసి పాములా రమణయ్య తదితరులు పాల్గోన్నారు.

## ప్రపంచం గర్వించ దగ్గ గొప్ప మేధవి డాక్టర్ బిఆర్ అంబేద్కర్



**బుచ్చి ఏప్రిల్ 13 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాలెంలోని అంబేద్కర్ భవనంలో దళితనాయకులు సూదల వెంకటరమణయ్య నేతృత్వంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా బిసి సంక్షేమాధికారి వై.వెంకటయ్య, పెన్నాడెల్టా ప్రాజక్టు మాజీ చైర్మన్ యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో మొదటగా అతిధులు భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటం వద్ద కేకును కట్ చేశారు.అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతుప్రపంచం గర్వించ దగ్గ మహోన్నత వ్యక్తి గొప్ప మేధవి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. పేద బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్‌సిఎస్‌టి అట్రాసిటి మెంబర్ కొపోలు రఘు, క్రిష్ణ, పచ్చామధుసూదన్‌రావు, వైసిపి మండల పార్టీ అద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి,కౌన్సిలర్లు బిట్రగుంట ప్రమీలమ్మ,చీర్ల ప్రసాద్‌యాదవ్,బెల్లం మల్లారెడ్డి,ఆర్‌కె .రవి,బెల్లం మల్లారెడ్డి, రాచూరు సత్యనారాయణ,మోర్ల భరత్, ఇప్పగుంట సుధాకర్‌రెడ్డి, చింతం చలపతి పలువురు నాయకులు,పెద్దఎత్తున పాల్గోన్నారు.

## విశ్వనాధరావుపేట బిట్ 1లో మా నమ్మకం నీవే జగనన్న




**బిట్రగుంట, ఏప్రిల్ 13 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట బిట్ 1 సచివాలయం పరిధిలో మా నమ్మకం నీవే జగనన్న కార్యక్రమం గురువారం జోరుగా కొనసాగింది. వేసవిని సైతం లెక్కచేయకుండా వైసిపి సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, ఎంపిటిసి సభ్యులు, గ్రామ వార్డు వాలంటీర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని వైసిపి గత నాలుగు సంవత్సరాల నుండి అందించిన సేవ కార్యక్రమాలు ప్రజలకు వివరించి వారి అనుమతితో ప్రతి ఇంటికి స్టిక్కర్లను అంటించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు మద్దిబోయిన పద్మ, ఎంపిటిసి సభ్యులు ఎ.కె.సుందర్‌రాజ్, పార్టీ నేతలు షేక్ షమీవుల్లా, యం.శేఖర్, వార్డు వాలంటీర్ మందాటి కిషోర్, గృహ సారధులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ పనులు త్వరితగతిన చేయాలి

**సైదాపురం ఏప్రిల్ 13 ప్రభాతవార్త** మండలంలోని సచివాలయ పరిధిలో నిర్మాణంలో ఉన్న సచివాలయం రైతు భరోసా కేంద్రం ,ఆరోగ్య కేంద్రాలు అలాగే నేడు-నేడు పథకం ద్వారా నిర్మాణంలో ఉన్న పాఠశాల భవనాలుత్వరితగతిన పూర్తి చేయాలని ఎంపిడిఒ ఎం.వెంకటేశ్వర్లు సూచించారు.మండల పరిధిలోని అనంత మడుగు గ్రామంలో నాడు-నేడు పథకం ద్వారా నేర్మిస్తున్న పాఠశాల భవనాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అనంతమడుగు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణంలో సుమారు ఒక్క కోటి 15 లక్షల రూపాయాలతో నాడు-నేడు ద్వారా 5 క్లాసుల రూంలతో భవనాన్ని నేర్మించడం జరుగుతుందని తెలిపారు.అలాగే పాత భవనానికి కిటకీల మరమ్మత్తు పనులు జరుగుతున్నాయని మండలంలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ భవనాలను త్వరగా పూర్తి చేయాలని చెప్పారు.అనంతరం ఆగ్రామ సచివాలయాన్ని పరిశీలించారు.

## పరీక్షే కేంద్రాలను పరిశీలించిన తహసిల్దారు



**సైదాపురం ఏప్రిల్ 13 ప్రభాతవార్త** మండలంలోని పదోతరగతి పరీక్షలకు సంబంధించి సైదాపురం, కలిచర్లులోని పరిక్షాకేంద్రాలను తహసిల్దారు విజయలక్ష్మీ గురువారం పరిశీలించారు.ప్రశాంతంగా పరీక్షలు జరుగుతున్నాయనివిద్యార్ధులకు తగిన సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని ఆమె అన్నారు.

## విశిష్ట సేవా పురస్కారం అవార్డు అందుకున్న గంటా నరసింహులు



**బుచ్చి ఏప్రిల్ 13 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంకి చెందిన ఆల్ ఇండియా ఎస్‌సి,ఎస్‌టి,బిసి మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అద్యక్షులు గంటా నరసింహులు విజయవాడ-3లో ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల గుర్గాపురంలో సమతాసేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన 12 వ వార్షికోత్సవంలో విశిష్ట సేవా పురస్కారం అవార్డు అందుకున్నారు. రాష్ట్ర నలుమూలలలో దళితులపై జరుగుతున్న దౌర్జన్యాలు,మానభంగాలు అత్యాచారాలపై పోరాటం చేస్తు,కరోనా సమయంలో కూడా వారికి సేవలు అందించిన సందర్భంగా ఈ అవార్డును అందజేశారు.సమతాసేవా సమితి ద్వారా నిరంజన్‌రెడ్డి, పోలీస్ హౌస్‌బోర్డు చైర్మన్ చింతా వెంకటేశ్వరరావు, డాక్టర్ పొన్నపల్లి విశ్వనారాయణ కృష్ణ చేతులు మీదుగా ఈ అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత గంటా నరసింహులు మాట్లాడుతు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 132 వ జయంతిని రాష్ట్ర మంతా పండుగలాగా జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో ముందుకు వెళతానని ఆయన స్పష్టం చేశారు.సంగం మండలం జెండాదిబ్బ వైసిపి సచివాలయ కన వ్వనర్ కరకంబాకం శంకరయ్య,బాబు ఆయనను అభి నందించారు.

## అన్ని దానాలలో కన్నా అన్నదానం మిన్న

**కావలి రూరల్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త** అన్ని దానాలలో కన్నా అన్నదానం మిన్న అని మీ కోసం సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దిలీప్‌కుమార్ రాయపాటి తెలిపారు. కావలి పట్టణంలోని కాలేరిగుంటలో నివసిస్తున్న కడు నిరుపేద కుటుంబాలకు దాత కోటా రాజశేఖర్‌రెడ్డి సహకారంతో దిలీప్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఆహారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహారం కోసం అల్లాడుతున్న ఇటువంటి కాలనీలో వున్న పేదలకు ఆహారం అందజేయడం చాలా సంతోషమని తెలిపారు. కాలనీలో నివసించే కొంత మందికి ఆధార్‌కార్డులు లేవని, వారి పిల్లలను బడికి పంపలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. స్థానిక నాయకులు, అధికారులు కలుగజేసుకొని ఆధార్ స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి ఆధార్‌కార్డులు ఇప్పించాలని కోరారు. ప్రతి ఒక్కరికి విద్య, వైద్యం అందించాల్సిన బాధ్యత వుందన్నారు. వివిధ స్వచ్ఛంద సంస్థలు సేవా దృక్పదంతో ఇటువంటి వారిని అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ట్రజరర్ కోటా రాజశేఖర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ ఎ.శ్రీనివాసులు, ఆర్డియస్ నికిత్ తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాల విషయంలో నిర్లక్ష్యం చేయడం తగదు



**కోవూరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో సదుద్దేశంతో అర్హత కలిగిన వారందరికీ అందజేసిన గృహ నిర్మాణాల విషయంలో గ్రామ సచివాలయ ఉద్యోగులు, లేఅవుట్ కన్వీనర్లు, గృహ నిర్మాణ శాఖ సిబ్బంది నిర్లక్ష్యం వహించడం మంచిది కాదని, ఎంపీడీవో శ్రీహరి ఘాటుగా పేర్కొన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు , సచివాలయ ఇంజనీర్లు, గృహ నిర్మాణ శాఖ అధికార సిబ్బందితో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు కూడా ఈ విషయంలో మండల స్థాయి అధికారులకు సహకరించి నిర్మాణాలు వేగవంతం అయ్యేందుకు సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఏప్రిల్ నెలాఖరులోగా ప్రతి సచివాలయ ఉద్యోగి వారికి ఇచ్చిన లక్ష్యాలను నూరుశాతం పూర్తిచేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. గృహ నిర్మాణానికి సంబంధించి నిధులు కూడా ఎప్పటికప్పుడు లబ్దిదారుల ఖాతాలో అందించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అంతేకాకుండా నిర్మాణానికి అవసరమైన ఇసుక , సిమెంట్,కమ్ములు కూడా సిద్ధంగా ఉన్నాయన్నారు. అనంతరం గృహ నిర్మాణ శాఖ డీఈ జగదీశ్వరి సచివాలయాల వారీగా సమీక్షించారు. ఈ సమీక్షలో ఈవోపీఆర్డీ కల్పన, కోవూరు గృహ నిర్మాణ శాఖ ఇన్‌చార్జి ఏఈ వెంకటేశ్వర్లురెడ్డి, తదితరులు ఉన్నారు.

## సచివాలయాల కన్వీర్లకు ప్రత్యేక ప్రశంస



**కోవూరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** కోవూరు మండలం సచివాలయం-2లో జరిగిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణను పూర్తిచేసిన పుస్తకాలను సచివాలయాల కన్వీనర్ ఎం. చిరంజీవి, ఎంపీటీసీ సభ్యుడు వేణుగోపాల్‌లు.. రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి చేతుల మీదుగా మండల సచివాలయాల కన్వీనర్ ప్రసాద్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన కోవూరు సచివాలయం-2 కన్వీనర్లు, గృహ సారథులు, ప్రజాప్రతినిధులను ప్రత్యేకంగా అభినం దించారు. జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, అంజన్‌రావు, వెంకటరమణారెడ్డి, తదితరులు ఉన్నారు.

## ఆహ్వానిత చెడుగుడు పోటీలు ఈ నెల 15న

**కోవూరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** కోవూరులోని చర్చి రోడ్డు ప్రాంతంలో ఈ నెల 15వ తేది శనివారం టి. పుల్లయ్య మెమోరియల్ జిల్లా స్థాయి ఆహ్వానిత చెడుగుడు పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు అమరరాజా, శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు గురువారం వారు మాట్లాడుతూ జిల్లాలోని ముదివర్తి, మోపూరు, అల్లూరు, గోగులపల్లి, దువ్వూరు, విడవలూరు, సోమరాజుపల్లి, ముదివర్తిపాలెం, యల్లాయపాలెం, మినగల్లు, రాపూరు, క్రైస్తవపాలెం, ముక్తాపురం, కొత్తవంగల్లు, ఇందుకూరుపేట, కోవూరు ప్రాంతాలకు చెందిన చెడుగుడు టీమ్‌లు మాత్రమే ఈ పోటీలో పాల్గొనాలని వారు తెలియజేశారు. మొదటి బహుమతిగా రూ. 15 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.12 వేలు, తృతీయ బహుమతిగా రూ.10 వేలు, చతుర్థ బహుమతిగా రూ.8వేలు, పంచమి బహుమతిగా రూ. 6 వేలను గెలుపొందిన విజేతలకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఆటలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బెస్ట్ అఫెన్స్, బెస్ట్ డిఫెన్స్, బెస్ట్ ఆల్ రౌండర్ ప్రోతానసహక బహుమతులు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన కోవూరు-2 ఎస్సై



**కోవూరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** కోవూరు-2 ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎం. రమ్య కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. వేదాయపాలెం స్టేషన్‌లో పనిచేస్తు న్న రమ్య కోవూరు -2 ఎస్సైగా బదిలీ అయ్యారు.

## జగనన్నే భావితరాలకు భవిష్యత్తు



**కోవూరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలో కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి సూచనల మేరకు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీకుమారి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి జగనన్న స్టిక్కర్లను ఇంటి యాజమాని అనుమతితో అందించడమే కాకుండా పార్టీ ఇచ్చిన బుక్‌లెట్‌లో ప్రశ్నలు అడిగి అందులో రాసే ఏర్పాటు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మోషా, మండల మహిళా అధ్యక్షురాలు జోనయతి, సచివాలయాల కన్వీనర్ శ్రీనివాసులురెడ్డి, ఎస్‌కే మస్తాన్, పద్మ, తదితరులు ఉన్నారు.

## వైభవంగా సాయినాథునికి అభిషేక పూజలు



**కోవూరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయిబాబా మందిరంలో గురువారం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి ఆధ్వర్యంలో పాలాభిషేకం పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపం డువగా నిర్వహించారు. ఆలయ ట్రస్టీ పచ్చిపాల గోపాల్‌రెడ్డి, చైర్మన్ పచ్చిపాల సుజాత, ధర్మకర్తలు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి-విజయలక్ష్మి దంపతులు, మేనేజర్ వెంకటరమణారెడ్డి, భక్తులు ఉ న్నారు.

## బీద.రవిచంద్రను మర్యాదపూర్వకంగా కలిసిన ధర్మవరం



**నెల్లూరు ఏప్రిల్ 13, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ నూతనంగా రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన సందర్భంగా ధర్మవరం.సుబ్బారావు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద.రవిచంద్రను మాగుంట లేఅవుట్‌లో ఉన్న బీద నివాసంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ తరుణంలో సుబ్బారావు బీద.రవిచంద్రకి శాలువా కప్పి, పూలబొక్కే ఇచ్చి ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం తోపాటు పలువురు నాయకులు ఉన్నారు.

## మిషన్ వాత్సల్య పథకం పై సమీక్షా



**సైదాపురం ఏప్రిల్ 13 ప్రభాతవార్త** స్దానిక ఎంపిడిఒ కార్యలయంలో రాపూరు ప్రాజక్టు సిడిపిఒ జి.సునంద ఆద్వర్యంలో మహిళా సంరక్షణ కార్యదర్శలకు,అంగన్‌వాడీ టీచర్లకు మిషన్ వాత్సల్య పథకం పై గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమీక్షలు ఎంపిడిఒ ఎం వెంకటేశ్వర్లు బాలల సంరక్షణ అధికారి సిహెచ్ సమత పాల్గోని ఈ పథకం అవగాహన కల్పించారు. సిడిపిఒ సునంద మాట్లాడుతు అనాధలు, అభాగ్యులు,తల్లిదండ్రులు కోల్పోయిన వారు పాక్షిక అనాధలు,విడాకులు పొందిన తల్లిదండ్రులు న్న వారు,ప్రాణాంతక వ్యాధిబారిన పడినవారు,తల్లిదండ్రులకు దూరమైన వారు కుటుంబం వదిలి వేసినవారు, పేదరికంలో ఇంటి పెద్దని కోలో ్పయిన వారు బాలల న్యాయ ఆదరణ సంరక్షణ చట్టం 2015 ప్రకారం ఇల్లు లేని పిల్లలకు , ప్రకృతి వైపరిత్యానికి గురైన బాలులు,బాలయాచకులు,బాల్య వివాహా బాధితులు,హెచ్ఐవి బాధితులు,వికలాంగులు, ఇతరల స్పాన్సర్‌షిప్ ద్వారా వారి అభివృద్ధికి ఉపయోగపడే విధంగా కుటుంబ వాతవారణంలో పెరగడానికి నిర్దిష్ట పరిధిలో ఒక్కొక్కరికి నెలకి 4 వేలు చొప్పున ఈ పథకం ద్వారా ,మహిళా అభివృద్ది శిశు సంక్షేమశాఖ బారత ప్రభుత్వం ఆర్ధిక చేయూత కొరకు నిధులు విడుదల చేయడం జరిగిందని తెలిపారు.అర్హత కలిగిన వారు ధరఖాస్తు చేసుకోవాలని వారి వివరాలను క్షేత్రస్దాయిలో అంగనవాడీ కార్యకర్తలు గుర్తించి ధరఖాస్తులు స్వీకరించాలని అన్నారు.ఈకార్యక్రమంలో ఎంఇఒ దయాకర్ రావు,సూపర్‌వైజర్లు సౌజన్య,రాధిక,పాతిమా,తదితరులు పాల్గోన్నారు.

## గడపగడపకు వైకాపాకు విశేషస్పందన



**కలువాయి ఏప్రిల్ 13 ప్రభాతవార్త** జోరు ఎండనుసైతం లెక్క చేయకుండా గడపగడపకు వైకాపా కార్యక్రమాన్నిమండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదరుమల్లి రాంకుమార్‌రెడ్డి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కలువాయి జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి పర్యవేక్షించారు.గ్రామ సర్పంచ్ మంగలపెంచలమ్మ,ఎంపిటిసి దూడల ఆదెమ్మ,గ్రామ నాయకులు చల్లా రమణారెడ్డి, మాజీ సర్పంచ్ చల్లా రాఘవరెడ్డి, వైకాపా నాయకులు,వాలింటరీలు,సచివాలయ సిబ్బందితో రాంకుమార్‌రెడ్డి ఇంటింటికి తిరుగుతు లబ్దిదారులకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమపథకాల గురించి వివరిస్తు వారు లబ్దిపొందిన సంక్షేమ పలాలను వివరించారు.మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డినే ముఖ్యమంత్రిగా ఆదరించాలని ఈ సందర్భంగా కార్యక్రమాన్ని కొనసాగించారు. ముందుగా రాంకుమార్‌రెడ్డి రాకతో మేళతాళాలు పెద్దఎత్తున గ్రామస్తులు పాల్గోని ఆయనకు స్వాగతం పలికారు.ఈకార్యక్రమంలో మండలాద్యక్షురాలు ఆర్ లక్ష్మీదేవి,వైస్ ఎంపిపి పంగా పెంచలనరసారెడ్డి,పార్టీ కన్వీనర్ మాకిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి, అన్ని గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటిసిలు, పాల్గోన్నారు.

## గుర్తుతెలియని మృతదేహానికి పోస్టుమార్టం



**జలదంకి,ఏప్రేల్13,ప్రభాతవార్తః** జలదంకి మండలం చినక్రాక పడమటి పొలిమేర్లలో గర్తించిని గుర్తుతెలియని మృతదేహానికి గురువారం పోస్ట్‌మార్టమ్ నిర్వహించారు.నెల్లూరునుంచి వచ్చిన పోరెన్సిక్ నిపుణులు,కావలి డి.ఎస్.పి వెంకటరమణ,కలిగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సాంబశివారావు, జలదంకి తహసిల్‌దార్ సిహెచ్ పద్మావతి,ఎస్.ఐ వీరేంద్రబాబు మద్యాహ్నంవేళ కుమ్మరకొండూరు వాగు సమీపంలోని ఉలసబాడవ వద్దకుచేరుకున్నారు.పూడ్చివున్న బాడీని వెలికితీసి పంచనామానిర్వ హిం చారు.అనంతరం పోస్ట్‌మార్టమ్ చేశారు.శవం గుర్తుపట్టలేని విధంగ వుండి చేతిపై వున్న మల్లికార్జున అన్న పచ్చబొట్టును గుర్తించారు.మృతదేహ శాంపిళ్ళను పోరెన్సిక్ నిపుణులు పరీక్షలకై తీసుకున్నారు.ఈసందర్భంగ డి.ఎస్.పి వెంకటరమణ మాట్లాడుతు అన్నికోణాలలో విచారణ జరిపి దీనివెనుక వున్న మిస్టరీని చేది స్తామని తెలియజేశాడు.

## వైకుంఠపురం క్షేత్రంలో తిరుచి ఉత్సవం



**పైదాపురం ఏప్రిల్ 13 ప్రభాతవార్త** మండల పరిధిలోని కృష్ణారెడ్డిపల్లి గ్రామంలోని వైకుంఠపురం క్షేత్రంలో సమర్థ సద్గురు తాతయ్యస్వామి ఆశ్రమం నందు వెలసియున్న శ్రీ మహావిష్ణువు,శ్రీమహాలక్ష్మీదేవి వార్ల ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడు వరోజు సమర్థ సద్గురు తాతయ్యస్వామి వారి ఆధ్వర్యంలో తిరుచి ఉత్సవం న స్నపన తిరుమంజనం ,హనుమంత వాహనం వంటి కార్యక్రమాలను గురువారం నిర్వహించారు.ఈ బ్రహ్మోత్సవాలలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## పొన్నుబోయిన చెంచురామయ్యసేవలు మరువలేనివి



**ఉదయగిరి ఏప్రిల్ 13 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని చెంచలబాబు అతిథి గృహంలో పొన్ను బోయిన చెంచురామయ్య 21 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా తూర్పు రాయల సీమ పట్టభద్రుల ఎంఎల్‌సిగా గెలుపొందిన కంచర్ల శ్రీకాంత్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఎంఎల్‌సిగా ఎన్నికైన తరువాత మొట్టమొదటి సారిగా ఉదయగిరి రావడం జరిగిందని చెంచురామయ్య లాంటి మహోన్నత వ్యక్తికి శ్రద్ధాంజలి ఘటించే అవకాశం కల్పించినందుకు చెంచలబాబు యాదవ్‌కు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా చెంచలబాబుయాదవ్ మాట్లాడుతు తన తండ్రి అయినటువంటి చెంచురామయ్య,1972లో ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులుగా ఉన్న సమయంలో మెట్టప్రాంతమైన ఉదయగిరి సమీపాన గల గండిపాళెం ప్రాజెక్టు కట్టాలని నిర్ణయించారని అన్నారు. ఆవిషయమై అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావును సంప్రదించి త్రాగు,సాగునీరు కోసం గండిపాళెం లో ప్రాజెక్టు కట్టడం ద్వారా వేల ఎకరాలకు సాగు నీరు అందించవచ్చనామోతామని తెలిపారు. ఆయన కృషి వల్లనే నేడు గండిపాళెంలోని జలాశయం పరిధిలోని అనేక బీడు భూములు సాగు భూములుగా మారాయని అన్నారు.తనతండ్రి ఈ విధమైన గొప్ప కార్యక్రమాలు చేసినందు వల్ల ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు.ఈకార్యక్రమానికి ఉదయగిరి పరిధిలోని చుట్టుపక్కల గ్రామ నుండి తెలుగుదేశం కార్యకర్తలు,నాయకులు, పాల్గొన్నారు.

## విద్యార్థి విభాగం సేవలు అభినందనీయం



**కోవూరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త** : కోవూరులోని తాలూకా కార్యాలయ ప్రాంగణంలో ఈ వేసవిలో ప్రజలు ఎలువంటి ఇబ్బందులు పడకుండా మంచినీరు అందించేందుకు గానూ మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో దివంగత నేత నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రంను గురువారం రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వేసవిలో తాగునీటి కొరకు ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేలా ప్రతి రోజూ మినరల్ వాటర్‌ను అందించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన వైసీపీ విద్యార్థి విభాగం నేతలను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, మండల యువజన విభాగం అధ్యక్షుడు విరంజీవి, సచివాలయాల కన్వీనర్ ప్రసాద్, వాణిజ్య విభాగం అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు వేణుగోపాల్, మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఎన్. సాయి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు అంజన్‌రావు, తదితరులు ఉన్నారు.

## సౌత్ రాజుపాలెంలో మా నమ్మకం నువ్వే జగన్



**నెల్లూరు సిటీ,ఏప్రిల్13,ప్రభాతవార్త** జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ,రాష్ట్ర కార్యదర్శి,డిసిసిబి మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్ రెడ్డి,తదితరులతో కలిసి మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు రూరల్ మండలం 12వ వార్డుసౌత్‌రాజుపాలెంలో విస్తృతంగా పర్యటించారు.ప్రతి కుటుంబ సభ్యులను పలకరించి జగనన్న ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.వార్డులలో సమస్యలపై ఆరాతీశారు.రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డికి అందరి ఆశీర్వాదాలు ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో సౌత్ రాజుపాలెం వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జలియన్ వాలాబాగ్ దుర్ఘటన దేశ భక్తిని రగిలిస్తూనే వుంది



**కావలి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త** జలియన్ వాలాబాగ్ దుర్ఘటన భారత స్వాతంత్ర పోరాట చరిత్రలో నెత్తురోడిన చీకటి రోజు అని,ఈ దుర్ఘటన దేశభక్తిని రగిలిస్తూనే వుంటుందని వక్తలు తెలిపారు. డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో అడివిరాజుపాళెం మున్సిపల్ పాఠశాలలో గురువారం జలియన్ వాలాబాగ్ దుర్ఘటనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి, డైరక్టర్ కూనం తాతిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రఘునాధరెడ్డి, సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డిలు పాల్గొని మాట్లాడారు. జలియన్ వాలాబాగ్ మారణ హోమానికి 104 ఏళ్ల అయిందన్నారు. ఇలాంటి కొన్ని సంఘటనలు జరిగి వందల సంవత్సరాలైనప్పటికీ వాటి నేపథ్యం గుర్తుకు రాగానే దేశభక్తిని రగిలిస్తూనే వుంటాయన్నారు.భారతీయుల స్వాతంత్ర్య కాంక్ష, పోరాట స్పూర్తి పెరగడంతో 28 ఏళ్ళ తర్వాత ఆంగ్లేయులు భారత్‌ను విడిచి వెళ్లాల్సి వచ్చిందని గుర్తు చేశారు.

## నాపై అసత్య ప్రచారాలు తగవు



**నెల్లూరు సిటీ,ఏప్రిల్13,ప్రభాతవార్త** జిల్లాలో ఏమి జరిగినా తనకు జోక్యం ఉందంటూ ప్రచారంచేయడం తగదని మాజీమంత్రి నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ మండిపడ్డారు.నగర నియోజకవర్గం 53వ డివిజన్ గాంధీగిరిజన కాలనీ తదితర ప్రాంతాల్లో స్థానిక నేతలతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం 103వ రోజు కార్యక్రమంలో భాగంగా పర్యటించారు.నగర నియోజక వర్గంలో సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఇంటింటికి వెళ్లి వైసీపీప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై వివరించారు.మిగిలిఉన్న అభివృద్ధి కార్యక్రమాలను త్వ రితగతిన పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ మాట్లాడుతూ ఇతర నియోజకవర్గాలకు సంబంధించిన విషయాలలో జోక్యం చేసుకునే పరిస్థితి నగర ఎమ్మెల్యేగా తనకు లేదన్నారు.తనపై అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవుపలికారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దేవరకొండ సుజాత,ఆశోక్ ఇతర వైసీపీ నాయకులుపాల్గొన్నారు.




## సాయినాధునికి విశేష పూజలు



**కలువాయి ఏప్రిల్ 13 ప్రభాతవార్త** మండలకేంద్రమైన కలువాయిలోని శ్రీషిర్డిసాయిబాబా మందిరం నందు గురువారం సాయినాధునికి విశేష పూజలు నిర్వహించారు.భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.ప్రతి గురువారం ఆలయం నందు నిర్వహించే అన్న ప్రసాద వితరణకార్యక్రమానికి ఉభయ కర్తలుగా గుండ్లపల్లి చినమస్తానయ్య,వసంత,దంపతులు వ్యవహారించారు. సాయింత్రం పల్లకీసేవ నిర్వహించారు.ఆలయ వ్యవస్థాపకులు చలమల యల్లారెడ్డి,సాయి భక్త బృందం కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## కృష్ణచైతన్యలో ప్రాంగణ ఎంపికలు



**నెలూ్లరు,ఏప్రిల్13 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక కృష్ణచైతన్య డిగ్రీ కళాశాలలో గురువారం ప్రాంగణ ఎంపికలను నిర్వహించారు. ఈ ఎంపికల్లో మేది అసిస్టెంట్ ఇన్సు రెన్స్ కంపెనీ, ఐసిఐసిఐ బ్యాంకులతో పా టూ ఐటీ కంపెనీలు పాల్గొని ఉద్యోగుల ఎంపికల కోసం ఇంటర్వ్యూస్ నిర్వహించారు. కాగా 35మంది వి ద్యార్థులు మేది అసిస్టెంట్ ఇన్సు రెన్స్ కంపెనీలో, ఐసిఐసిఐ బ్యాంకులో 16మంది ఉద్యోగాలకు ఎంపికై య్యారు. ఈ సందర్బంగా కృష్ణచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్లు ఆర్‌వి.కృష్ణారెడ్డి, పర్వతరెడ్డి చం ద్రశేఖర్‌రెడ్డిలు మాట్లాడుతు తమ విద్యార్థులు కోర్సు పూర్తిఅయ్యేసరికి ఉద్యోగులకుగా అవ్వాలనే సంకల్పంతో ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చుకుని ప్రతి ఏటా ప్రాంగణ ఎంపికలను నిర్వహించటం జరుగుతుందన్నారు. ఇప్ప టికే తమ విద్యార్థులు వందలమంది విప్రో, ఇన్‌ఫోసిస్, టెక్ మహేంద్ర, టిసిఎస్, క్యాప్‌జెమిని లాంటి కంపె నీల్లో ఉద్యోగాలు సాధించి జీవితంలో స్థిరపడ్డారన్నారు. ప్రస్తుతం 51మంది ఉద్యోగాలకు ఎంపిక కావటం జరిగిందని వీరికి వార్షికంగా 2.5లక్షల ప్యాకేజీ ఉంటుందన్నారు. రానున్న రోజుల్లోవీరు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. అనంతరం ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ బి.సుధారాణి, అడ్మిన్ డీన్ సి.రామాంజనేయులురెడ్డి, ప్రిన్సిపాల్ ఎస్.నాగయ్య, ప్లేస్‌మెంట్ అధికారి డి.భానుచంద్రారెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శిలాపలకాలకే పరిమితమైన చంద్రబాబునాయుడు పాలన



**కావలి రూరల్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఐదు సంవత్సరాల పాలనంతా శిలాపలకాలకే పరిమితమైందని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి రూరల్ మండలం ఆనెమడుగు పంచాయతీ ఆకుతోట గ్రామంలో గురువారం 101వ రోజు ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మూడు సంవత్సరాలలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయని చెప్పడం చాలా సంతోషంగా వుందన్నారు. వర్షాలు సమృద్ధిగా పడి పంటలు పుష్కలంగా పండుతున్నాయన్నారు. గతంలో వైఎస్ఆర్ కాలంలో, ఇప్పుడు జగన్మోహన్‌రెడ్డి కాలంలో పంటలు పుష్కలంగా పండుతున్నాయని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలన అంతా కూడా శిలపలకాలకే పరిమితమైందన్నారు. గతంలో పోలవరం ప్రాజెక్టును వైఎస్ఆర్ ప్రారంభిస్తే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పూర్తి చేస్తున్నారన్నారు. మధ్యలో చంద్రబాబునాయుడు చేసిందేమి లేదన్నారు. సంగం బ్యారేజి కూడా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పూర్తి చేసి నెల్లూరు జిల్లా మొత్తం నీటిని అందిస్తూ చిట్టచివర వున్న కావలి నియోజకవర్గానికి నీటిని అందించడం జరిగిందని తెలిపారు. కావలి ట్రంకురోడ్డు, ఫిషింగ్ హార్బర్ లాంటివి ఎన్నో సియం జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలను మభ్య పెట్టే విధంగా చంద్రబాబు పాలన వుంటే సియం జగన్మోహన్‌రెడ్డి పాలన మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపించడం జరుగుతుందన్నారు. దీనికి ఉదాహరణ రామాయపట్నం పోర్టు, ఫిషింగ్ హార్బర్‌లని తెలిపారు. ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్న సియం జగన్మోహన్‌రెడ్డికి పట్టంకట్టేందుకు సిద్ధంగా వున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారధులు పాల్గొన్నారు.

## జగనన్న ఇళ్ళ నిర్మాణాల లక్ష్యాల్ని పూర్తి చేయాలి



**కావలి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీ పరిధిలో జగనన్న ఇళ్ళ నిర్మాణాల లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలని కావలి ఆర్డీవో శీనానాయక్ అధికారులను ఆదేశించారు. కావలి ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాకరంగా నవరత్నాలలో భాగంగా పేదలందరికి ఇళ్లు కార్యక్రమం చేపట్టారన్నారు. అయితే ఉగాదికే గృహ ప్రవేశాలు చేయాల్సి వుండగా అనుకూలించలేదన్నారు. అందుచేత యుద్ధప్రాతిపదికన లబ్దిదారుల సహకారంతో అధికారులు సమన్వయంతో ఇళ్ల నిర్మాణాల్ని పూర్తి చేయాలన్నారు. లబ్దిదారులు గృహ ప్రవేశాలు చేయించేలా సిద్ధం చేయాలన్నారు. సంబంధిత అధికారుల్ని ఇళ్ల నిర్మాణాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో హౌసింగ్ ఇఇ, తహశీల్దార్, వివిధ శాఖల ఎఇలు, విఆర్వోలు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో టీమ్ స్పిరిట్, లీడర్ షిప్ క్వాలిటీ పెంచేందుకే యూత్ ఫెస్ట్



**కావలి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త** విద్యార్థుల్లో టీమ్ స్పిరిట్, లీడర్ షిప్ క్వాలిటీ పెంపొందించేందుకే యూత్ ఫెస్ట్ ఎంతగానో దోహదపడుతుందని డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల కార్యదర్శి డాక్టర్ దామిశెట్టి బాలసురేష్ తెలిపారు. కావలి డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం యూత్ ఫెస్ట్ 2క23 ఘనంగా జరిగింది. పేపర్ ప్రజంటేషన్, క్విజ్ ప్రోగ్రాంతో పాటు విద్యార్థులు కళాశాల ఆవరణలో స్టాల్స్, ఫుడ్ స్టాల్స్, గేమ్స్ స్టాల్స్, జూక్ బాక్స్‌లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తమ కళాశాలలో విద్యతో పాటు అన్ని రంగాలలో విద్యార్థులను తీర్చిదిద్ది ఉద్యోగవకాశాలు కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తు న్నామన్నారు. కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్‌నాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి.రావు, కళాశాల ఎవో జి.రమేష్‌బాబు, అధ్యాపకులు సుజల, ఎస్.నాగకిషోర్, ఎన్.వి.కిషోర్, కె.వేణుగోపాల్, జి.వెంకటేష్, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు. పేపర్ ప్రజంటేషన్‌లో ప్రతిభను చాటిచెప్పిన విద్యార్థులకు బహుమతులు, దృవపత్రాలు అందజేశారు.

## కొత్త రకాల పంటల పరిశీలచిన వ్యవసాయ అధికారులు



**కొడవలూరు ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** కొడవలూరు మండలం, యల్లాయపాలెం గ్రామములో గురువారం జిల్లా వనరుల కేంద్రం నుండి డిడిఎ శివనారాయణ మరియు కెవికె సైన్టిష్ట్ విజయ్ కుమార్ స్థానిక రైతు అట్లా కోటారెడ్డి పొలంలో మినుము విబిఎన్ 8 రకంను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు యాజమాన్య పద్ధతులు రైతులకు వివరించడం జరిగింది. అదే క్రమంలో మండలంలోని గండవరం గ్రామములో రైతు విష్ణు తేజరెడ్డి పొలంలో సేంద్రీయ వ్యవసాయలో వరి రకాలైన నావార, మైసైర్ మల్లిక రకాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సిహెచ్ఎస్ లక్ష్మీ, వ్యవసాయగ్రామ సహాయకులు మహేష్, కవిత మరియు రైతుల పాల్గొన్నారు.

## మంత్రి కాకాణి పరామర్శ



**కోవూరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త** : కోవూరు మండలం పాటూరు గ్రామానికి చెందిన వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సమీప బంధువు మృతిచెందారు. ఈ మేరకు గురువారం చిట్టమూరు కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించి తన సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాటూరు ఎంపీటీసీ సభ్యుడు విజయసేనారెడ్డి, తదితరులు ఉన్నారు.

## బిఎస్-6 ఫేజ్2 ప్రమాణాలతో మార్కెట్‌లోకి ఇసుజు

**నెల్లూరు,ఏప్రిల్13 ప్రభాతవార్త-విద్య** కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తమ సంస్థ తయారుచేసే వాహనాలను మొత్తం బిఎస్-6 ఫేజ్2 ప్రమాణాలకు అనుగుణంగా తయారు చేసి నూతన ఉత్పాదనలను మార్కెట్‌లోకి విడుదల చేయటం జరిగిందని ఇసుజు మోటార్స్ ఇండియా డిప్యూటీ ఎండి తోరు కిషిమెటో పేర్కొన్నారు. గురువారం నగరంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ ఉత్తత్పులను సమూలంగా ఆదునీకరించి ఇండియా రోడ్లకు అనుగుణంగా తయారు చేయటం జరిగిందన్నారు. వాణిజ్యరంగంలో వినియోగించే పికప్స్, లగ్జరీ కోసం వినియోగించే ఎస్‌యూవీస్ ల మెడల్స్‌లో మార్పులు చేశామని ఈ మార్పులతో తమ వాహనాలు మరింత భద్రత, సౌకర్యం, మైలేజీ, నూతన స్టైల్స్‌ను వినియోగదారులకు అందించనుందన్నారు. తమ వాహనాల్లో ఎకు ్కవ మన్ననలు పొందిన డీ-మాక్స్, ఎస్-క్యాబ్స్ మెడల్స్ మరింత స్టైల్‌న సంతరించుకుందన్నారు. అలాగే డి-మాక్స్ సూపర్ స్రాంగ్ సింగిల్ క్యాబ్ ప్లాట్‌డెక్‌లో ఏసీ వేరియంట్స్‌ను ప్రవేశపెట్టామన్నారు.వీ-క్రాస్ లో నూతన డిజైన్, అల్లాయ్‌వీల్స్, డార్క్ గ్రే ఓఆర్‌వీఎఓంలు, ఫ్రంట్‌ఫాగ్‌ల్యాంప్ గార్నష్ ప్రీమియం బ్రౌన్ డ్యూయల్ టోన్,డ్యూయల్‌టోన్ డ్యాష్‌బోర్డు డోర్ ప్యానెల్ కేఫ్ తదితర అంశాలు ఉన్నాయన్నారు. వీ-క్రాస్ జెడ్ ఎఎంటి వేరియంట్‌లో ట్రాక్షన్ కంట్రోల్ సింస్టమ్ ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్ , మిలీ డీసెంట్ కంట్రోల్ వంటి అత్యాధునికమైన పీచర్ అందుబాటులో ఉంచామన్నారు. తమను అందరూ ఆదరించానలి ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ వాత్సల్యపై రాపూరులో అవగాహనా సదస్సు

**రాపూరు,ఏప్రిల్13ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం ఇటివల ప్రవేశపెట్టిన మిషన్ వాత్సల్య పథకంపై గురువారం రాపూరులోని వెలుగు కార్యలయంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి సిహెచ్ సునంధ ఆధ్వర్యంలో నెల్లూరు ఐసిడిఎస్‌బాలల సంరక్షణ అధికారి సిహెచ్ సమత మిషన్ వాత్సల్యపై అంగన్‌వాడీ కార్యకర్తలకు,మహిళా సంరక్షణ కార్యదర్శులకువివరించారు. అనాధలు,అభాగ్యులు, తల్లిదండ్రులను కోల్పోయిన వారు,తల్లిదండ్రులు దూరమైనవారు, పాక్షిక అనాధలు,తల్లిలేక తండ్రిని కోల్పోయిన వారు విడాకులు పొందిన తల్లిదండ్రుల వద్ద వున్న వారు,కుటుంబం వదిలి వేసిన,తల్లిదండ్రులుప్రాణాంతక వ్యాధి భారిన పడినా, పేదరికంతో ఇంటి పెద్దను కోల్పోయిన వారు,బాలల న్యాయ ఆదరణ ,సంరక్షణచట్టం 2015 ప్రకారం ఇల్లు లేని పిల్లలకు పకృతి వైపరిత్యానికి గురైన బాలలు,బాల యాచకులు,బాల్యవివాహ భాదితులు,హెచ్ఐవి భాదితులు,వికలాంగులు,ఇతరులకుఈ పథకం వర్తిస్తుంద న్నారు.దీని ద్వారా వారి అభివృద్ధికి ఉపయోగపడే విధముగాకుటుంబ వాతావరణంలో పెరగడానికి నెలకు రూ.4,000లు చోప్పున మిషన్ వాత్సల్య పథకం ద్వారా మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ భారత ప్రభుత్వం నుండి నిధులు విడుదల చేయబడతాయన్నారు. ఇటువంటి వారిని గుర్తించి వారికి ఈ పథకం ద్వారా లబ్దీ పొందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళా సంరక్షణ కార్యదర్శులు వున్నారు.